క్లుప్తంగా

స్ఫూర్తిదాయకుడు జనార్దన్‌రెడ్డి


నివాళులర్పిస్తున్న ప్రభుత్వ విప్ సునీత

రాజాపేట : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు చింతలపురి జనార్దన్‌రెడ్డి స్ఫూర్తిదాయకుడని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని రేణికుంట గ్రామంలో స్వాతంత్ర్య సమరయోధుడు చింతలపురి జనార్దన్‌రెడ్డి సంతాప సభ కార్యక్రమాన్ని నిర్వహించగా గొంగిడి సునీతామహేందర్ రెడ్డి హాజరై నివాళులర్పించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బూర్గు భాగ్యమ్మ నర్సిరెడ్డి, మదర్ డెయిరీ డైరెక్టర్ వెంకట్‌రాంరెడ్డి, గొల్లపల్లి రాంరెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాశ్ల ఉపేందర్, సభ్యులు, టీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రాజిరెడ్డి, నాయకులు జెల్ల భిక్షపతి గౌడ్, తిరుమలేష్, శ్రీశైలం, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌కు వినతి

చౌటుప్పల్ : మండల పరిధిలోని దండుమల్కాపురం గ్రామంలోని సర్వే నెంబర్ 348లోని నక్షాబాటను ఆక్రమించి రైతులపై దౌర్జన్యానికి దిగుతున్న ఐటీసీఎల్ కంపెనీ వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పలువురు రైతులు సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి వినతిపత్రం అందజేశారు. మల్కాపురం నుంచి పోచంపల్లి మండలం జిబ్లక్‌పల్లి వరకు ఉన్న నక్షాబాటను కాపాడి తమకు న్యాయం చేయాలని బొర్రోళ్లగూడెం, ఖైతాపురం, దోతిగూడెం, అంతమ్మగూడెం, జబ్లిక్‌పల్లి గ్రామాల రైతులు కోరారు.

పోరాటాలకు సిద్ధం కావాలి

అడ్డగూడూరు : రాష్ట్రంలో మాలలకు అన్ని రంగాల్లో అన్యాయం జరుగుతుందని, న్యాయం కోసం పోరాటాలకు సిద్ధంకావాలని మాలమహానాడు తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు ఎలిజాల ప్రవీణ్ అన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య పిలుపు మేరకు ఈనెల 15న హైదరాబాద్‌లోని రవీంద్రభారతీలో మాలమహానాడు కార్యదర్శి వర్గ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు, కార్యక్తలు పాల్గొన్నారు..

అండర్‌పాస్‌ను ఏర్పాటు చేయాలి

భువనగిరిటౌన్ : సింగన్నగూడెం చౌరస్తా వద్ద అండర్‌పాస్ వెంటనే నిర్మించాలని డిమాండ్ చేస్తూ సోమవారం భువనగిరి పట్టణంలోని చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 48గంటల నిరసన దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు టీపీసీసీ సభ్యులు తంగళ్లపల్లి రవికుమార్ హాజరై మాట్లాడారు. సింగన్నగూడెం బైపాస్ దాటుతున్న క్రమంలో అనేక మంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గం మాజీ ఇన్‌చార్జ్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, నాయకులు దొనకొండ రాములు, చల్లగురుగుల రఘుబాబు, కూర వెంకటేశం, నక్కల ఆదినారాయణ, బాలరాజు, మజహార్, అవైజ్, నర్సింహ, సాయి, శ్రీనివాస్, పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల నిరసన

మోత్కూరు : అసెంబ్లీలో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పారిశుద్ధ్య కార్మికులను అవహేళన చేస్తూ మాట్లాడిన వైఖరిని నిరసిస్తూ సోమవారం మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షుడు సూరారం నాగయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు సూరారం భాస్కర్‌లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్మికులు రాచకొండ స్వామి, ఎం.కృష్ణ, జినుకల వెంకన్న, కె.రాజేశ్వరి, టి.పరశురాం పాల్గొన్నారు.

మండలి డిప్యూటీ చైర్మన్‌ను కలిసిన నాయకులు

భువనగిరిటౌన్ : శాసన మండలి డిప్యూటీ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన బండా ప్రకాశ్‌ను సోమవారం భువనగిరి చెందిన నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఆయన పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ముదిరాజులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కొల్పుల కమలాకర్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కొల్పుల హరినాథ్, నాయకులు ఆకుల యాదగిరి, కూర గోపాల్, ఉపేందర్, జహంగీర్ పాల్గొన్నారు.

వైభవంగా మల్లన్న బ్రహ్మోత్సవాలు

తుర్కపల్లి : మండలంలోని ముల్కలపల్లి మలన్న స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఒగ్గు పూజారులు అగ్నిగుండాలను నిర్వహించారు. అనంతరం మూలమూర్తులకు అభిషేకాలు నిర్వహించి, ఉత్సవ మూర్తులను అలకరించి, మల్లన్న, కేతమ్మ, బలిజమేడలమ్మతో కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కల్యాణోత్సవాన్ని తిలకించడానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. అనంతరం ప్రభుత్వ విప్ సునీత స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయ కమిటీ సభ్యులు విప్‌ను సన్మానించారు. దేవాలయ కమిటీ చైర్మన్ సాయి, సర్పంచ్ మల్లప్ప, నరేందర్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, పాల్గొన్నారు.

నేటి నుంచి బసవేశ్వరుడి బ్రహ్మోత్సవాలు

- పడమటి సోమారంలో మూడు రోజుల పాటు వైభవంగా ఉత్సవాలు
- లక్షకు పైగా హాజరుకానున్న భక్తులు
- ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ కమిటీ


విద్యుత్ లైట్లతో ముస్తాబైన ఆలయం



బీబీనగర్ : భక్తుల కొంగు బంగారం.. గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ లింగబస్వేశ్వరుడు.. మండలంలోని పడమటి సోమారంలో వెలిసిన శ్రీ లింగబస్వేశ్వరుడి స్వామి వారి ఆలయ బ్రహోత్సవాలు నేటి నుంచి (మంగళవారం) ప్రారంభంకానున్నాయి. ఇప్పటికే ఆలయాన్ని ముస్తాబు చేశారు. అటూ అధికారులు, ఆలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు ఎర్పాట్ల పనుల్లో నిమగ్నమయ్యారు.

బ్రహ్మోత్సవాల వివరాలు

ఈనెల 14న గణపతి పూజ, అంకురార్పణ, అఖండ దీపారాధన, స్వామి వారికి అబిషేకం, స్వామి వారి ఊరేగింపు ఎదుర్కోళ్లు, రాత్రి స్వామి కల్యాణమహోత్సవం, 15న సుప్రభాత సేవ, రాత్రి అగ్ని గుండాలు, 16న తెల్లవారుజామున స్వామి వారి అగ్నిగుండలోకి ప్రవేశం, విమాన రథోత్సవం ఉరేగింపు, చక్రస్నానంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.

లక్షకు పైగా భక్తుల రాక

ఈ బ్రహ్మోత్సవాలకు రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన గిరిజన భక్తులు అధిక సంఖ్యలో బ్రహ్మోత్సవాలకు తరలివస్తారు. ప్రతి ఏటా ఉత్సవాలకు సుమారు లక్ష మంది భక్తులకు పైగా వచ్చి స్వామి వారిని దర్శించుకొని తమ మెక్కులను తీర్చుకుంటారు. అంతేగాకుండా మూడు రోజుల పాటు నిర్వహించే ఈ బ్రహోత్సవాలకు గిరిజనులు ముందుగానే వచ్చి ఆలయ పరిసర ప్రాంతాల్లో గుడారాలు వేసుకొని ఉత్సవాలు ఉత్సవాలు పూర్తయ్యే వరకూ అక్కడే ఉంటారు.

ముమ్మరంగా ఏర్పాట్లు

దేవదాయశాఖ ఆధీనంలో ఉన్న ఈ ఆలయ బ్రహోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా అధికారులు ఏర్పాట్లును చేపడుతున్నారు. భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున ఆలయ పరిసర ప్రాంతంలో తొక్కిసలాట జరగకుండా గేట్లను ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే భక్తులకు అందుబాటులో చలి వేంద్రాలు, వైద్యశిబిరాలు, సమాచార కేంద్రం, తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేస్తున్నారు. ఆలయం పునర్నిర్మాణంలో ఉన్నందున విద్యుత్ దీపాలను అమర్చి సర్వంగా సుందరంగా ముస్తాబు చేశారు.

ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు



బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపడుతున్నాం. ఇతర రాష్ట్రల నుంచి వచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకొని వసతులను మరింతపెంచాం. అధికారులు, ప్రజా ప్రతినిధులు, దాతల సహకారంతో బ్రహ్మోత్సవాలు విజయవంతం చేసేలా కృషి చేస్తున్నాం.

– వాకిటి బస్వారెడ్డి, ఆలయ చైర్మన్, పడమటిసోమారం,

ఎలాంటి అవంఛానీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయనున్నారు.

కుంభాభిషేక మహోత్సవంలో మంత్రి జగదీశ్‌రెడ్డి


పూజల్లో పాల్గొన్న మంత్రి

బీబీనగర్ : మండలంలోని గూడూరు గ్రామంలో పునర్నిర్మించిన శ్రీ ఉమామహేశ్వర ప్రసన్నాంజనేయ ఆలయంలో స్వామివార్ల ప్రతిష్ఠాపనలో భాగంగా నిర్వహిస్తున్న కుంభాభిషేక మహోత్సవ పూజల్లో సోమవారం మంత్రి జగదీశ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివార్లను దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వహకులు అర్చకులతో మంత్రితో పాటు, ఇతరులకు ఆశీర్వచనాలు చేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీచైర్మన్ సందీప్‌రెడ్డి, ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి, ఎంపీపీ సుధాకర్‌గౌడ్, బీజేపీ రాష్ట్ర నాయకులు నారాయణరెడ్డి, సర్పంచ్ బాల్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చౌటుప్పల్‌ను మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల

చౌటుప్పల్ : చౌటుప్పల్‌ను మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం అని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. సోమవారం చౌటుప్పల్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తంగడపల్లి రోడ్డులో సెంట్రల్ లైటింగ్ త్వరలో సహకారం కానుందన్నారు. చిన్నకొండూర్ రోడ్డును రెండు వరుసలుగా విస్తరిస్తామన్నారు. ప్రజలకు అవసరమైన సౌకర్యాలు, వసతులు కల్పించేందుకు పెద్ద ఎత్తున నిధులు వెచ్చిస్తామన్నారు. ఇందుకోసం తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. మంత్రి కేటీఆర్‌ను తీసుకువచ్చి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయిస్తామన్నారు. అలాగే అంశాల వారీగా ప్రజా సమస్యలను సభ్యులు సమావేశంలో లేవనెత్తారు. కాలనీలు నివాసగృహాలపై ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్‌లను మార్చాలని వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం కోరారు. ఖాళీగా ఉన్న కో–ఆప్షన్ సభ్యుల నియామక ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని సూచించారు. అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మిస్తున్న బహుళ అంతస్తుల భవనాలపై చర్యలు తీసుకోవాలని బీజేపీ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు డిమాండ్ చేశారు. కేవలం నోటీసులు ఇచ్చి అధికారులు చేతులు దులుపుకుంటున్నారని ఆరోపించారు. రోడ్లను ధ్వంసం చేస్తున్న ఏయిర్‌టెల్ కేబుల్ సంస్థకు కౌన్సిల్‌కి సమాచారం లేకుండా ఎలా అనుమతి ఇచ్చారని ప్రశ్నించారు. ఇలా పలు సమస్యలను సమావేశంలో లెవనెత్తారు. అనంతరం పలు తీర్మాణాలు చేశారు. ఈ సమావేశంలో కమీషనర్ భాస్కర్‌రెడ్డి, డీఈ విశ్వేశ్వర్‌రావు, సభ్యులు గోపగోని లక్ష్మణ్, లింగస్వామి, సుల్తాన్ రాజు, విజయలక్ష్మీ, వనజ, దండ హిమబిందు, బొడిగె అరుణ, తాడూరి శిరీష, ఉబ్బు వరమ్మ, ఉన్నారు

అసంపూర్తి పనులను పూర్తి చేస్తాం

మున్సిపాలిటీలో అసంపూర్తిగా మిగిలిన పనులన్నింటినీ పూర్తిచేస్తామని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఆగిపోయిన అభివృద్ధిని పరుగులు పెట్టించడమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్నామన్నారు. ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తానని తెలిపారు. పట్టణ కేంద్రంలో అసంపూర్తిగా నిలిచిపోయిన ఊరచెరువు మినీట్యాంక్ బండ్, ఇండోర్ స్టేడియాలను సోమవారం ఆయన సందర్శించారు. ఆగిపోయిన పనులను పరిశీలించారు. సంబంధిత అధికారులతో మాట్లాడారు. పనులు పూర్తిచేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా పట్టణ నడిబొడ్డున నిరాధారణకు గురైన గాంధీపార్కు స్థలాన్ని సందర్శించారు. పార్కును ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు చేపడుతామని హామీ ఇచ్చారు. అనంతరం ఈఎస్‌ఐ ఆస్పత్రికి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆయన వెంట మున్సిపల్, సింగిల్‌విండో చైర్మన్‌లు వెన్‌రెడ్డి రాజు, చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీశైలం, నారాయణపురం జెడ్పీటీసీ భానుమతి, మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషిచేయాలి


భువనగిరి : మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్‌రావు

భువనగిరి : బీజేపీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్‌రావు అన్నారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన స్ట్రీట్ కార్నర్‌లో భాగంగా 'ప్రజాగోష బీజేపీ భరోసా' కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగ్‌రావు, ఉపాధ్యక్షుడు చందా మహేందర్ గుప్తా, పట్టణ కమిటీ అధ్యక్షుడు ఉమాశంకర్ రావు, నాయకులు శ్రీశైలం, విజయభాస్కర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, సుమిత్ర, పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌పై ప్రజల్లో అసంతృప్తి

బొమ్మలరామారం : బీఆర్‌ఎస్ పార్టీపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని బీజేపి విజయం తధ్యమని బీజేపి రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని యావపూర్ గ్రామంలో సోమవారం బీజేపి జెండావిష్కరణ చేసి అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రంగారామాగౌడ్, మండల పార్టీ అధ్యక్షులు జగ్గర్ల ఆనంద్ గౌడ్, ఎలబోయిన రవిశంకర్, బుడిద రాజుగౌడ్, తూంకుంట గణేష్, కీసరి సంతోష్‌రెడ్డి, ఆరె కుమార్, కృష్ణ, మహేష్ గౌడ్, వట్టిపల్లి గోపాల్ , పాండు డాక్టర్,భాస్కర్ రెడ్డి, హరి కృష్ణ పాల్గొన్నారు.

అభివృద్ధి శూన్యం

ఆత్మకూరు(ఎం) : బీఆర్‌ఎస్ ప్రజా ప్రతినిధులు ఆస్తులను కూడబెట్టుకున్నారే తప్ప ఎటువంటి అభివృద్ధి చేయలేదని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ప్రజాగోస–బీజేపీ భరోసా' కార్నర్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకముందు రాష్ట్రం వచ్చిన తర్వాత అభివృద్ధిలో ఎటువంటి మార్పు లేదని చెప్పారు. తెలంగాణ వస్తే మన బ్రతుకులు బంగారుమయం అవుతాయని అనుకున్నామని అయితే సీఎం కేసీఆర్ కుటుంబ మాత్రం బంగారుమయం అయిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, రాష్ట్ర నాయకులు అబ్బయ్య, మురళీధర్‌రెడ్డి, జిల్లా నాయకులు కృష్ణయ్య, ఇంద్రారెడ్డి, సత్యనారాయణ, కాశీనాథ్, కుమార స్వామి, మత్సగిరి, మజ్జిగ నరేష్, ప్రశాంత్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి

భూదాన్‌పోచంపల్లి : బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు సమగ్ర అభివృద్ధి చెందాయని వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్‌యాదవ్ అన్నారు. సోమవారం మండలంలోని జలాల్‌పురం గ్రామంలో హెచ్‌ఎండీఏ నిధులతో బస్టాండ్ నుంచి గ్రామపంచాయతీ వరకు చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ పర్నె రజిత మల్లారెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బైరు బాలరాజుగౌడ్, వార్డు సభ్యులు దివ్య సుధాకర్, బుచ్చిరాములు, నాయకులు లక్ష్మయ్య, లింగారెడ్డి, కుమార్, భాస్కర్, శ్రీనివాస్, స్కైలాబ్, జంగయ్య, వెంకటేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిపై అవగాహన పెంచుకోవాలి


అవగాహన కల్పిస్తున్న డాక్టర్ పాపారావు

బీబీనగర్ : కుష్టు వ్యాధి బారిన పడ్డవారు దానిపై అవగాహన పెంచుకోవడం ద్వారా వ్యాధిని నివారించుకోవచ్చని జిల్లా లెప్రసీ అధికారి, డాక్టర్ పాపారావు అన్నారు. జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని లెప్రసీ కాలనీలో స్పర్శ లెప్రసీ అవగాహన ఉద్యమ సదస్సును సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కుష్టు వ్యాధిపై అవగహన కల్పించారు. వ్యాధిగ్రాస్తులకు ఫస్ట్ ఎయిడ్ కిట్స్, బ్లాంకెట్స్, పండ్లు, చెప్పులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ యశోద, పీహెచ్‌సీ వైద్యుడు యాదగిరి, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

భువనగిరి : విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని డీఈఓ కె నారాయణరెడ్డి అన్నారు. పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లోని విజేతలకు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సోమవారం బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. విద్యార్థుల ఉన్నతి కోసం పూర్వ విద్యార్థుల సంఘం చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శెట్టి బాలయ్య యాదవ్,లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల స్వాధీనం అక్రమం

భువనగిరిటౌన్ : 2008–09లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలను ఇప్పటి ప్రభుత్వం, అధికారులు అక్రమంగా స్వాధీనం చేసుకుంటున్నారని వెంటనే ఆపాలని మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం భువనగిరి తహసీల్దార్ వెంకట్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కొంతమంది బేస్మెంట్ కట్టి వదిలేసినట్లు తెలిపారు. కాని అధికారులు ఇప్పుడు వచ్చిన బీఎన్‌తిమ్మాపురం గ్రామస్తులకు ఇవ్వడం కోసం గతంలో ఇచ్చిన వాటిని అక్రమంగా తొలగిస్తున్నారన్నారు. వెంటనే ఆపకపోతే పెద్ద ఎత్తున్న ధరా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నర్సింహ, రేణుకప్రదీప్, బాధితులు సత్తుశ్యాం, మల్లేష్, అపర్ణ, శైలజ ఉన్నారు.

వైభవంగా రాజగోపాలస్వామి రథోత్సవం


రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని ఇంద్రియాల గ్రామంలో శ్రీ రుక్మిణ, గోదాసమేత శ్రీ రాజగోపాలస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం స్వామివారి రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. పూలతో అలంకరించిన రథంలో స్వామివారిని ప్రతిష్ఠించి డప్పువాయిద్యాలతో పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. ఉదయం హోమం, పూర్ణాహుతి, సాయంత్రం చక్రస్నానం, ఆశీర్వాదం, పండిత సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ సుర్వి జగన్‌గౌడ్, సర్పంచ్ దొడ్డి అలివేలు, ఎంపీటీసీ యాదగిరి, ఉపసర్పంచ్ సాయిరాం, మాజీ సర్పంచ్ బండి కృష్ణ, మాజీ మార్కెట్‌కమిటీ డైరెక్టర్ నోముల మాధవరెడ్డి, గరిసె జంగయ్య, రాము, యాదగిరి, నర్సింహ, యాదయ్య, ఎల్లయ్య, శ్రీశైలం పాల్గొన్నారు.

పార్లమెంటరీ కమిటీతో విచారణ జరిపించాలి

భువనగిరిటౌన్ : ఆదాని కుంభకోణంపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పార్లమెటరీ కమిటీ వేసి విచారణ జరిపించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ జాతీయ కమిటీ పిలుపు మేరకు భువనగిరిలోని ఎల్ఐసీ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. వెంటనే ప్రత్యేక కమిటీ వేసి ఆదాని కుభకోణంపై విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎల్ఐసీ బ్రాంచ్ మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జంగమ్మ, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అశోక్, రాజయ్య, నాయకులు ఇమ్రాన్, వెంకటేష్, యాదయ్య పాల్గొన్నారు.

లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూం ఇళ్లు

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని సర్వేల్ గ్రామంలోని డబుల్ బెడ్‌రూం ఇళ్లను లబ్ధిదారులకు అందజేస్తామని మండల ప్రత్యేకాధికారి మాన్యనాయక్ అన్నారు. సర్వేల్ గ్రామసభ నిర్వహించి లబ్ధిదారులకు లాటరీ పద్ధతిలో సోమవారం ఎంపిక చేశారు. రూ.3.71కోట్లుతో 64ఇళ్ల నిర్మాణం చేశారు. 114 దరాఖాస్తులుకు గాను 64మంది లబ్ధిదారులను ఎంపి చేయడానికి ప్రజలు, దరఖాస్తుల సమక్షంలో లాటరీ ద్వారా ఎంపికచేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రాజు, ఎంపీడీఓ రాములు, ఆర్ఐ కవిత, సర్పంచ్ కట్టెల భిక్షపతి, ఎంపీటీసీ సభ్యుడు యాదయ్య పాల్గొన్నారు.

వృత్తిదారులకు బడ్జెట్‌లో నిధులు పెంచాలి


తుర్కపల్లి : విరాళాలు సేకరిస్తున్న సీపీఎం నాయకులు

భూదాన్‌పోచంపల్లి : వృత్తిదారులకు బడ్జెట్‌లో నిధులు పెంచాలని సీపీఎం జిల్లాకార్యదర్శి వర్గ సభ్యుడు మాటూరి బాలరాజుగౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. చ సోమవారం మండలంలోని ధర్మారెడ్డిపల్లి గ్రామంలో ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించారు. అనంతరం విరాళాలు సేకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బడ్జెట్ కంటే నిధులు తగ్గించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, సభ్యులు ప్రసాదం విష్ణు, కోట రాంచంద్రారెడ్డి మధు, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

తుర్కపల్లి : ప్రజాఉద్యమాలకు విరాళాలు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం పిలుపునిచ్చారు. సోమవారం తుర్కపల్లి మండలంలోని దాత్తాయిపల్లి గ్రామంలో సోమవారం సీపీఎం ప్రజా ఉద్యమాలకు ఇంటింటికి తిరిగి నిధులు వసూలు చేశారు.అ నంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి జహంగీర్ మండల సీనియర్ నాయకులు లింగయ్య దుర్గయ్య, మంతిర నరసింహ, కళాకారులు ఎండీ జహంగీర్, శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు.

24గంటలూ విద్యుత్ సరఫరా చేయాలి


విద్యుత్ అధికారికి వినతిపత్రం అందజేస్తున్న అతహర్, నాయకులు

భువనగిరిటౌన్ : రైతులకు అంతరాయం లేకుండా 24గంటల ఉచిత విద్యుత్ అందజేయాలని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో భువనగిరి డివిజన్ ఇంజనీర్ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ నాయకుడు అతహర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉచిత విద్యుత్‌పథకం అమలు కావవడం లేదని ఆరోపించారు. ఎప్పుడు కరెంట్ వస్తుందో తెలియని పరస్థితి నెలకొన్నదని ఆరోపించారు. అనంతరం విద్యుత్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సుర్వి వెంకటేష్, శ్రీనివాస్, సాయి, రాకేష్, సోహేల్ ఉన్నారు.

కిసాన్‌సెల్ ఆధ్వర్యంలో

24 గంటల పాటు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ కిసాన్‌సెల్ ఆధ్వర్యంలో సోమవారం భువనగిరి పట్టణంలోని నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్, టీపీసీసీ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్, నాయకులు జహంగీర్, మత్రి నర్సింహారెడ్డి, శ్రీకాంత్, నర్సింహ, కృష్ణ, ప్రదీప్, అవేస్‌చిస్తీ, ఎండి మజహర్, యాదగిరి, పాల్గొన్నారు.

వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

చౌటుప్పల్ : ఉచిత వైద్యశిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని దండుమల్కాపురం గ్రామ సర్పంచ్ ఎలువర్తి యాదగిరి అన్నారు. దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రాథమిక, జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో సోమవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాలను ఆయన ప్రారంభించారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యుడు శశిధర్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, కోటేశ్వర్‌రావు, దివీస్ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు, సాయికృష్ణ, వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత


కాచారంలోని స్వామి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ దయానంద్, హరిశంకర్‌గౌడ్

యాదగిరిగుట్ట రూరల్ : ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, బీజేపీ రాష్ట్ర నాయకుడు సుధగాని హరిశంకర్ గౌడ్‌లు అన్నారు. మండలంలోని కాచారం గ్రామంలో ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి నిర్వహిస్తున్న శ్రీ గౌరీ రేణుక వాసవీ బసవలింగేశ్వరస్వామి ఆలయంలో, రేణుకా ఎల్లమ్మ కల్యాణ మహోత్సవంలో వారు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించి, తీర్థ ప్రసాదాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జనగాం మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల లింగయ్య, బాలరాజ్, వీరేషం, శ్రీనివాస్, బీజేపీ సీనియర్ నాయకులు లెంకలపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మల్లికార్జున స్వామి కల్యాణం

బొమ్మలరామారం : మండలంలోని మర్యాల గ్రామంలో శ్రీ భ్రమరాంభ, కేతమ్మ మల్లికార్జున స్వామి కల్యాణం సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ సంఖ్యలో గ్రామస్తులు స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. శివ సత్తుల పూనకాలు, అగ్ని గుండాలపై భక్తుల నృత్యాలు, సాయంత్రం బండ్లు బోనాలతో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుర్మిండ్ల దామోదర్ గౌడ్, ఎంపీటీసీ అనితా ఈశ్వర్ గౌడ్, సింగిల్ విండో మాజీ చైర్మన్ మోకు మధుసూదన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ చీర సత్యనారయణ, మన్నె శ్రీధర్,సందెగల్ల పెద్దులు, దేశెట్టి చంద్రశేఖర్, ఉప సర్పంచ్ తత్తరి అశోక్, ముద్దం శ్రీకాంత్ రెడ్డి, ప్యారారం రాములు, చీర గణేష్, తూంకుంట గణేష్, విక్రాంత్ రెడ్డి, హన్‌మాండ్ల బాబు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రానికి చెందిన ముగ్గు కళమ్మకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ రూ.60వేల చెక్కు, యాస కృష్ణారెడ్డికి మంజూరైన రూ.50వేల చెక్కు, జెట్ట నవీన్‌కు మంజూరైన రూ.50వేల చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ యాస కవితాఇంద్రారెడ్డి, నాయకులు కోరె భిక్షపతి, సోలిపురం అరుణ, ప్రతికంఠం శ్యంతన్‌రాజు, శేఖర్, స్వామి, సత్తయ్య పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని గుడిమల్కాపురం గ్రామంలో రూ.50లక్షలతో సీసీ రోడ్డులు, అండర్ డ్రైనేజీ పనులుకు సోమవారం సర్పంచ్ మన్నె పుష్పలత శంకుస్థాపన చేశారు. గ్రామా అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గుత్త ప్రేంచందర్‌రెడ్డి, శ్రీనివాస్, శ్రీను, రాజు, రాములమ్మ, పాల్గొన్నారు. .

ఆలయాభివృద్ధికి విరాళం

బొమ్మలరామారం : మండలంలోని రామస్వామి తండాలో గల శ్రీ వీరన్న భద్రకాళీ స్వామి ఆలయాభివృద్ధికి బీఆర్ఎస్ జిల్లా నాయకులు మచ్చ శ్రీనివాస్‌గౌడ్ సోమవారం రూ.21వేల విరాళం అందజేశారు. ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఈ సందర్భంగా శ్రీనివాసగౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాచ్యా నాయక్, వాల్దా భీమా నాయక్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ ఎన్నిక

మోటకొండూర్ : మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠాన పరిరక్షణ కమిటీని సోమవారం గ్రామంలో ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా ఆడెపు శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా మంచాల కుమార్, చిట్టిగల్ల ఉప్పలయ్య, ప్రధాన కార్యదర్శి మంచాల సత్యనారాయణ, ఆడెపు స్వామి, కార్యదర్శిగా మంచాల శంకరయ్య, నరసింహ, కోశాధికారిగా మల్లేష్, సలహాదారుగా శ్రీనివాస్, ఉపేందర్, శ్రీనివాస్, ఉపేందర్, భాస్కర్ పాల్గొన్నారు.

క్రీడా సామగ్రి అందజేత

బొమ్మలరామారం : మండలంలోని ప్యారారం గ్రామంలో సోమవారం ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు భువనగిరి రోటరీ క్లబ్ చైర్మన్ ఎంపల్ల బుచ్చిరెడ్డి సహకారంతో రూ.10వేల విలువ గల క్రీడా సామగ్రిని ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సరిత, రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ జ్ఞాన ప్రకాష్ రెడ్డి, సర్పంచ్ రవీందర్ రెడ్డి, భూపాల్‌రెడ్డి నగేష్ పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలోని శ్రీఉమామహేశ్వరస్వామి దేవాలయంలో ఈనెల 17నుంచి 19వరకు నిర్వహించనున్న కల్యాణోత్సవ వేడుకల కరపత్రాలను సోమవారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పట్టణ కేంద్రంలో ఆవిష్కరించారు.

రైతులకు రుణమాఫీ చేయాలని వినతి

రామన్నపేట : రైతుల పంట రుణాలను ఏకకాలంలో మాఫీ చేయాలని కాంగ్రెస్ నాయకులు సాల్వేరు అశోక్, ఎండీ జమీరొద్దిన్ డిమాండ్ చేశారు. రైతుల రుణాలను మాఫీ చేయాలని కోరుతూ కాంగ్రెస్ కార్యకర్తలు సోమవారం తహసీల్దార్ వి.ఆంజనేయులకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ మహబూబ్, నంగునూరి యాదయ్య, లింగస్వామి, మహేశ్వరం అశోక్, మల్లికార్జున్, యుగందర్, నరసింహ పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ

భువనగిరి : మండలంలోని తుక్కాపురం గ్రామ పరిధిలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి ఆధ్వర్యంలో రూ.10 వేలు విలువ చేసే క్రీడా సామగ్రిని అందజేశారు.